## క్లుప్తంగా

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాయిశేఖర్

**రాయదుర్గంటౌన్:** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాయి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. గత ఒకటోతేదీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఎన్నికలో 90 ఓట్ల మెజార్టీతో తాయిశేఖర్ గెలుపొందారు. ఆదివారం సాయంత్రం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి సంఘం సభ్యులు, సమాజ బంధువులు, పట్టణ ప్రముఖులు, ఆత్మీయులు హాజరై తాయిశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### విజేతగా గోవిందవాడ జట్టు



గోవిందవాడ ఆర్డీటీ జట్టుకు షీల్డ్‌ను అందజేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్:** మండలంలోని గోవిందవాడ జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు పోటీలు ఆదివారం జరిగాయి. క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో గోవిందవాడ ఆర్డీటీ , కణేకల్లు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో గోవిందవాడ ఆర్డీటీ జట్టు విజయం సాధించింది. కణేకల్లు జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా గోవిందవాడ గ్రామానికి చెందిన సోమనాథ్‌గౌడ్ రూ.41,125తో పాటు షీల్డ్, రన్నర్ జట్టుకు రూ. 20,225లతో పాటు షీల్డ్‌ను గోవిందవాడ గ్రామ ప్రజలు అందజేశారు. టీడీపీ యువనాయకుడు కాలవ భరత్ తదితరులు పాల్గొన్నారు.

### వజ్రకరూరులో మోస్తరు వర్షం

**వజ్రకరూరు:** మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. గ్రామంలోని కాలనీల్లో వర్షపునీరు పెద్ద ఎత్తున ప్రవహించింది. రైతులు వ్యవసాయ పనులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### కుందుర్పి మండల ఉపాధ్యక్షుడికి సన్మానం



మటం భీమప్పను సన్మానిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కుందుర్పి:** వైఎస్సార్‌సీపీ కుందుర్పి మండల ఉపాధ్యక్షుడిగా ఎంపికైన మందపల్లికి చెందిన మటం భీమప్పను మాజీ ఎంపీపీ, మండల కన్వీనర్ రాయుడు ఆదివారం సన్మానించారు. కుందుర్పి మండల ఉపాధ్యక్షుడిగా మటం భీమప్పను పార్టీ అధిష్టానం నియమించింది. ఈసందర్భంగా మటం భీమప్ప.. పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సీనియర్‌నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### మార్కెట్ యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకారం



బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు

**రాయదుర్గంటౌన్:** రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా ఉండాల హనుమంతరెడ్డి, వైస్ చైర్మన్‌గా దానవేంద్రతోపాటు 13 మంది డైరక్టర్లతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక కణేకల్లు రోడ్డులోని మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. కమిటీ డైరెక్టర్లుగా తులసి, హంపమ్మ, నిర్మల, భారతి, శాలిబాయి, విశాలక్ష్మి, లావణ్య, రఘునాథ్, తిమ్మారెడ్డి, హనుమంతు, ఆనంద్, అంభోజీరావు, చాంద్‌బాషా ప్రమాణ స్వీకారం చేశారు.

### మానవత్వం చాటిన ఆర్డీఓ

**కళ్యాణదుర్గం రూరల్:** కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు మానవత్వం చాటుకున్నారు. శెట్టూరు మండలంలోని మంగంపల్లిలో పూజారి ఆంజనేయులు, భార్య అంజలి, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తుండేవారు. అయితే కోవిడ్ సమయంలో అంజలి మృతి చెందింది. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలు త్రిలోక్‌నాథ్, సాయినాథ్‌ను తండ్రి ఆంజనేయులు చూసుకునేవాడు. అయితే ఆంజనేయులు శనివారం గుండెపోటుతో మృతిచెందగా, పిల్లలిద్దరూ అనాథలయ్యారు. కనీసం తండ్రి అంత్యక్రియలు నిర్వహించలేని పరిస్థితి. మానవతా దృక్పథంతో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబు ఆదివారం మంగంపల్లికి వెళ్లి చిన్నారులను పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కలసికట్టుగా ఆర్డీటీని కాపాడుకుందాం

**ఆర్డీటీని కాపాడుకోకపోతే చరిత్ర హీనులే**

- అధికారంలో ఉన్నా.. మంత్రి ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు?
- రంగయ్య పాదయాత్రకు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేల మద్దతు

**శెట్టూరు:** ఉమ్మడి జిల్లాలో పేదల అభ్యున్నతే ధ్యేయంగా సేవలందిస్తున్న ఆర్డీటీని కాపాడుకోలేకపోతే కూటమి పాలకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కోసం మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్రకు ఆదివారం మద్దతు తెలిపారు. అనంతరం కై రేవు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లాకు జీవనాడి అయిన ఆర్డీటీని కాపాడుకోవడానికి అందరం కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జిల్లా మంత్రి సత్యకుమార్ ఆర్డీటీని కాపాడుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని చిత్తూరు జిల్లా పార్లమెంట్ అబ్జర్వర్ చవ్వా రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు.

**ఆర్డీటీ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమం చేయాలి**

ఆర్డీటీ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి అన్నారు. జిల్లాలో ప్రభుత్వాలు కూడా అందించలేని సేవలు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అందించారని గుర్తు చేశారు. గతంలో దళిత, గిరిజనులతోపాటు బీసీలను ఎవరూ పట్టించుకునే పరిస్థితిలేదని, అలాంటి సమయంలో విదేశాల నుంచి నిధులు తీసుకొచ్చి, విద్య, వైద్యం, పక్కా గృహాలు నిర్మించారన్నారు. గ్రామాల్లో పనులు లేకపోతే ఉపాధి కల్పించడం, తాగునీటి సమస్య తీర్చడంలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా చేయలేని కార్యక్రమాలను ఆర్డీటీ చేస్తూ వచ్చిందన్నారు. 50 ఏళ్లుగా ప్రభుత్వం కంటే ఎక్కువగా నిధులు ఖర్చు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్డీటీ పరిరక్షణ విషయంలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గంతోపాటు బత్తలపల్లిలో ఆర్డీటీ ఆస్పత్రులు నిర్మించి గొప్పగా సేవలందిస్తోందన్నారు. ఆర్డీటీ పరిరక్షణకు మాజీ ఎంపీ రంగయ్య పాదయాత్ర చేయడం గొప్ప విషయమన్నారు.

**ఆర్డీటీ ఆస్పత్రుల్లో నాణ్యమైన సేవలు ..**

ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో అందించలేని నాణ్యమైన వైద్యం ఆర్డీటీ ఆస్పత్రుల్లో అందుతోందని ఎమ్మెల్సీ మంగమ్మ అన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయకుండా కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. నిరుపేదలకు ఇళ్లు నిర్మించిందని, ఎంతో మంది యువకులను ఉన్నత విద్యావంతులుగా, ఉన్నత క్రీడాకారులుగా తీర్చిదిద్దిందన్నారు. ప్రతి గ్రామం నుంచి ఆర్డీటీ లబ్ధిదారులు ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్రకు మద్దతు తెలపాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కదలిరావాలన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేసే వరకూ పోరాటానికి మద్దతు ఇస్తామన్నారు.

**ఆర్డీటీ సేవలు ఆగిపోతే పేదలకు నష్టం**

ఆర్డీటీ సేవలు ఆగిపోతే పేదలకు నష్టం జరుగుతుందని, ఎంతో మంది నిరుపేదలకు ఇళ్లు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి గొప్ప స్థాయికి తీసుకువచ్చిందని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి అన్నారు. అన్ని రంగాల్లోనూ ప్రభుత్వానికి దీటుగా సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయకపోవడం దారుణమన్నారు. జిల్లాలో ఆర్డీటీ ఆగిపోతే జరిగే నష్టాన్ని గుర్తించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య ఈ ప్రాంత ప్రజలను, ఈ ప్రాంతం నమ్మిన సంస్థను కాపాడటం కోసం పాదయాత్ర చేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి గొప్ప సంస్థ కోసం చేస్తున్న పాదయాత్రకు అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలన్నారు.

**నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు..**

ఉమ్మడి జిల్లాలో సత్యసాయి, ఆర్డీటీ సంస్థలు జిల్లా ప్రజలకు జీవనాడులుగా ఉన్నాయని, నిస్వార్థంగా జిల్లా ప్రజల అభ్యున్నతికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు వైఎస్సార్‌సీపీ చిత్తూరు జిల్లా అబ్జర్వర్ చవ్వారాజశేఖర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉందని, జిల్లాలో ఓ మంత్రి ఏకంగా బీజేపీలో కీలకంగా ఉన్నారని, అలాంటప్పుడు ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయించే బాధ్యత వారిపైనే ఉందన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కోసం చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని నేరుగా ఢిల్లీ పంపి విదేశాలు నిధులు ఆపకుండా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆర్డీటీని పరిరక్షించకపోతే కూటమి ప్రభుత్వం పాలకులు చరిత్ర హీనులవుతారన్నారు.

**ఆర్డీటీ పరిరక్షణ కోసం కుటుంబం సైతం..**

**కళ్యాణదుర్గం:** ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త పీఏసీ సభ్యుడు డాక్టర్ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. పాదయాత్రకు మద్దతుగా మాజీ ఎంపీ తలారి రంగయ్య సతీమణి ఉషా, కుమార్తె శ్రావ్య శెట్టూరు మండలంలోని యాటకల్లు గ్రామంలో జరుగుతున్న పాదయాత్రకు మద్దతు తెలిపారు. తాము కూడా ఆర్డీటీ పరిరక్షణకు పాదయాత్రలో భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల కోసం ఆర్డీటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆగిపోతే జిల్లాలో పేదలు తీవ్రంగా కష్టాలపాలవుతారన్నారు.



చెర్లోపల్లి నుంచి లక్ష్మంపల్లి వరకు ట్రాక్టర్లతో రైతుల సంఘీభావం



మాజీ ఎంపీ రంగయ్య పాదయాత్రకు మద్దతు తెలిపిన కుమార్తె శ్రావ్య, భార్య ఉషా



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి చిత్రంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు రంగయ్య, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, మాదినేని ఉమా

## అందరి భవిష్యత్ కోసమే పాదయాత్ర

- మాజీ ఎంపీ తలారి రంగయ్య

**శెట్టూరు:** వెనుకబడిన ప్రాంతంలో అందరి భవిష్యత్ కోసమే తాను పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా ఆదివారం పాదయాత్ర ఐదో రోజుకు చేరుకుంది. ఉదయం బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై కై రేవు, చెర్లోపల్లి, లక్ష్మంపల్లి వరకు పాదయాత్ర సాగింది. తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేస్తే ఈ ప్రాంతం మరో 50 ఏళ్ల పాటు సేవలు అందుతాయన్నారు. ఆర్డీటీ పరిరక్షణకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రఘునాథరెడ్డి, మున్సిపల్ విభాగం కన్వీనర్ ఐ. సుధీర్, స్థానిక సర్పంచు చిట్టెమ్మ, మండల కన్వీనర్లు ఎంఎస్ రాయుడు, గోళ్ల సూరి, జీహెచ్ రాయుడు, హనుమంతరాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటప్ప, ఎంపీపీలు సోమనాథ్‌రెడ్డి, అంజి, కమలా నాగరాజు, కంభం చంద్రశేఖర్ రెడ్డి, భీమేష్, సర్పంచులు ఈరన్న, విరుపాక్షి గౌడ్, ప్రకాష్, వెంకటేశులు, గొర్ల గంగాధర్, విరుపాక్షి, పాలయ్య, ఎంపీటీసీలు ప్రహ్లాద, నరసింహులు, మల్లేశు, సురేష్, పార్టీ అనుబంధ నాయకులు హరినాథ్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, మహాబలి, మిద్ది సుధాకర్, ఖాసీం, ఇమాంవలి, ప్రతాప్, ప్రకాష్, గిరిప్రసాద్, పార్టీ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, యర్రంపల్లి కృష్ణమూర్తి, చరణ్, రామాంజినేయులు, బిక్కిహరి, నాయకులు సత్తి, ఈరన్న, పాండురంగ, రాజశేఖర్, అనంత రెడ్డి, వీరాంజనేయులు, చటాకుల రామాంజనేయులు, శ్యాంసుందర్ చౌదరి, టైలర్ వన్నూరు స్వామి, లింగప్ప, నాగేంద్ర, సిద్ద లింగప్ప, మాజీ ఎంపీటీసీ విరుపాక్షప్ప, మల్లికార్జున, బోయ రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శుభకార్యం**



వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

**కణేకల్లు:** మండలంలోని హనకనహాళ్ గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు బోయ నాగన్న కూతురు భారతి, ధనుంజయ్య వివాహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. యువ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి, హనకనహాళ్ మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, స్థానిక నాయకులు పి.రామాంజనేయులు, పెన్నోబలేషు, సుంకన్న, అనిల్, వివిధ అనుబంధ సంఘాల నేతలు వేమన, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, ఉషారాణి, భాస్కర్‌రెడ్డి, కెంగుట రామిరెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

**అండేపల్లిలో..**

**కళ్యాణదుర్గం రూరల్:** కంబదూరు మండలంలోని అండేపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మయ్య కుమార్తె వివాహ వేడుకలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కళ్యాణ దుర్గం మండలంలోని దాసంపల్లిలో జరిగిన పార్టీ నాయకుడు శంకరరెడ్డి గృహ ప్రవేశంలోనూ అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, మండల కన్వీనర్ హనుమంతురాయుడు, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, తిమ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, గాజుల రామాంజనేయులు, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

**నేడు కుందుర్పిలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర**

**కుందుర్పి:** ఆర్‌డీటీని పరిరక్షించాలని కోరుతూ మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర సోమవారం కుందుర్పి మండలంలో సాగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఎంపీపీ కమల నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు లక్ష్మంపల్లిలో పాదయాత్ర ప్రారంభమై కంబాలపల్లి, ఎర్రగుంట, అల్లాపురం, అప్పిలేపల్లి మీదుగా రాత్రికి మందలపల్లి చేరుకుంటుందన్నారు.

## వైభవంగా బసవేశ్వరుడి విగ్రహ ప్రతిష్ట



ఉండబండలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం



మాట్లాడుతున్న అతిథులు

**ఉరవకొండ (విడపనకల్లు):** విడపనకల్లు మండలంలోని ఉండబండలో బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ట ఆదివారం వైభవంగా జరిగింది. గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ రాజేంద్ర కరిబసవ స్వామి పర్యవేక్షణలో ప్రతిష్ట నిర్వహించారు. కార్యక్రమానికి నాగణహళ్లి స్వాములు కుమార స్వామి, శరణుస్వామి, మహంతిస్వామి, విగ్రహశిల్పి సందీప్ కుమార్, నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షుడు నాగన్నగౌడ్ తదితరులు హాజరయ్యారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ జగజ్యోతి బసవేశ్వరుడి వచనాలు, వీర శైవధర్మం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు వినోద్‌కుమార్, భరత్‌కుమార్, మహేంద్ర, నాగేంద్రస్వామి, బండేగౌడ, శివకుమార్, వీరభద్రగౌడ్, నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘం సభ్యులు చీకల గురికి బొజ్జప్ప, ప్యాపిలి సత్యనారాయణ, మోపిడిచంద్ర, టీచర్‌లోకేష్ ,పాటిల్ నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య తీర్చండి సార్....



నారాయణపురంలో నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబును కోరుతున్న గ్రామస్తులు

**కళ్యాణదుర్గం రూరల్:** మా గ్రామంలో తాగునీటి సమస్య తీర్చండి సార్..అంటూ మండల పరిధిలోని నారాయణపురం గ్రామస్తులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును ఆదివారం కోరారు. కొంత కాలంగా నారాణపురంలో తాగునీటి సమస్య ఉంది. గ్రామస్తులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను కోరినా ఫలితంలేకపోయింది. ఆదివారం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించగా, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

### ఘనంగా పోతప్పస్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక అలంకరణలో పోతప్పస్వామి, సుంకలమ్మ అమ్మవారు

**బొమ్మనహాళ్:** మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో పోతప్పస్వామి, సుంకలమ్మ, నాగులదేవి విగ్రహ ప్రతిష్ట ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం కుంభాభిషేకం, హోమాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా కుంభాభిషేకం , స్వామివారి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన బాషా

**బొమ్మనహాళ్:** మండలంలోని ఎల్‌బీ నగర్ వద్ద ఆదివారం ట్రాక్టర్ ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. బళ్లారికి చెందిన బాషా అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన భార్య, కూతురితో కలిసి కణేకల్లుకు వెళ్తున్నారు. అదే సమయంలో రాళ్ల ట్రాక్టర్ యర్రగుంట వైపు వస్తుండగా ఎల్‌బీ నగర్ వద్ద వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. స్థానికులు ప్రైవేట్ అంబులెన్స్‌లో బళ్లారి విమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



వైఎస్ విగ్రహం ముందు ఒరిగిపోయిన ఇనుప విద్యుత్ స్తంభం

**కూడేరు:** స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహం ఎదుట విద్యుత్ స్తంభం ఓ వైపు ఒరిగి ప్రమాదకరంగా మారింది. స్తంభం కిందనే రేకులుతో తయారు చేసిన దుకాణాలున్నాయి. అక్కడే ఆటో స్టాండ్ కూడా ఉంది. దీంతో ఆటోలు వరుసలో నిలిపి ఉంటారు. బస్టాండ్‌లోకి వెళ్లేందుకు విద్యుత్ స్తంభం పక్కన నుంచే నిత్యం జనం తిరుగుతుంటారు. ఈ దురు గాలులకు ఒరిగిన స్తంభం ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

## వైఎస్సార్‌సీపీ కమిటీల్లో పలువురికి చోటు



**కళ్యాణదుర్గం:** నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం, కంబదూరు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ , కళ్యాణదుర్గం రూరల్ మండలం, శెట్టూరు, కుందుర్పి మండలాల నూతన కమిటీలను ప్రకటిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలయ్యింది. ఎన్నికైన ఆయా మండలాల కమిటీ సభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మసముద్రం మండలం ఉపాధ్యక్షులుగా బోయ రాము, నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వడ్డే వెంకటేశులు, చిన్న ఆంజనేయులు, గొల్ల చంద్రన్న, కార్యదర్శులుగా రామన్న, గొల్ల నాగన్న, గొల్ల చంద్రప్ప, గొల్ల శివన్న, రాయల రాము, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా శంకర్‌రెడ్డి, శీనప్ప, మంతేష్, గోవిందు, బోయలింగమయ్య, బోయ బాదిపల్లి, ముక్కన్న, పొట్ల ఆదినారాయణ, బోయ రవి, రంగస్వామి, తిప్పారెడ్డి, రాము, పరమేష్, నాగరాజు, దొణతిమ్మప్ప, దండు గోవిందప్ప, గొల్ల శివన్న, వై.బసన్న, గంగేద్రను ఎంపిక చేశారు.

**కళ్యాణదుర్గం మండలం:** ఉపాధ్యక్షులుగా కె.మల్లికార్జున, అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సి.వన్నూరుస్వామి, బి.రామాంజనేయులు, పోతన్న, ఎన్. బొజ్జన్న.కార్యదర్శులుగా నరసింహులు, సత్తి, హెచ్.నారాయణ, శీనా, ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా చంద్ర, కె.మల్లికార్జున, ప్రకాష్, మధు, ఈశ్వర్, రాజన్న, చిత్తయ్య, సుదర్శన్, రామాంజినేయులు, ఆంజనేయులు, బి.వెంకటేశులు, పి.నవీన్‌కుమార్, పి.హరి ప్రసాద్, ఎం.వెంకటేష్ నాయక్, వి.ఆంజనేయులు, షేక రియాజ్, గంగాధర, హనుమంతు.

**కళ్యాణదుర్గం మున్సిపాలిటీ:** ఉపాధ్యక్షులుగా బోయ రాఘవేంద్ర, గొల్ల తంబన్న, ప్రధాన కార్యదర్శులుగా హబీబ్, వడ్డే భీమలింగ, బోయ ఉమాపతి, గాజుల అంజి. కార్యదర్శులుగా పీట్ల మురళి, ఎం.గంగప్ప, యాసిన్, బండి రామిరెడ్డి, బోయ నల్లప్ప, ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా నీరుగంటి సురేష్, కోలా పశుల మారుతీ ప్రసాద్, పూజారి గణేష్, బోయ తిప్పేస్వామి, బోయ వన్నూరు, వెలుగు నాగరాజు యాదవ్, వెలుగు శివ, బోయ సురేష్, వంకా ఉమేష్ రెడ్డి, దేవ, బోయ చిన్నారాయుడు, తలారి నాగరాజు, ఆటో నటరాజ్, బేదల శ్రీనివాసులు, టీకేబీ దాదా ఖలందర్, బోయ వెంకటేశు, బేల్దారి తిప్పేస్వామి, బ్రహ్మయ్య యాదవ్, బోయ మారుతి.

**కంబదూరు మండలం:** ఉపాధ్యక్షులు ఎ.లోక్‌నాథ్, కె.వెంకటేశులు, ప్రధాన కార్యదర్శులుగా మల్లారి వెంకటేశులు, దిష్ మాధవయ్య, కె.చిరంజీవి, బి.తిమ్మరాయుడు. కార్యదర్శులుగా బి.గంగన్న, వి.నాగరాజు, ఎం. ముత్యాలు, బి.లింగమయ్య, గొల్ల ఈరన్న. ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా ఖాజా కార్పెంటర్, నాగన్న గౌడ్, పెద్దప్పయ్య, అక్కులప్ప, నాగరాజు, వెట్టి పవన్, జోము పాపన్న, డి.రామాంజనేయులు, హరిజన గోపాల్, బి.రామాంజినేయులు, హరిష్ యాదవ్, అంకె నరసింహులు, తిమ్మయ్య కురుబ, నరసింహులు, అక్కులప్ప, లింగప్ప, వన్నూరుస్వామి, రామన్న, బి.మూర్తి, గొల్ల నాగేంద్ర, ఎరుకుల నరేష్, మాల నరసింహులు, బెస్త సాయి.

**కంబదూరు టౌన్ :** ఉపాధ్యక్షులు బాగేపల్లి చంద్ర, బి.గోపి, ప్రధాన కార్యదర్శులుగా ఈ.పవన్ కుమార్, ఎరుకుల ముత్యాలప్ప, జూల భీమసేన, ఈ రాజు, అలీ బాష.
కార్యదర్శులుగా టి.అనీల్ కుమార్, బెస్త నారాయణ, బలిజ వెంకటప్ప, బలిజ వన్నూరు, వడ్డే రాజు, ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా పెరమాళ్ల బాబు, బెస్త శ్రీనివాసులు, వడ్డే కుమార్, బోగం రమేష్, దినకర్, వెట్టి నారాయణప్ప, మల్లికార్జున, శివ ప్రసాద్, కార్పెంటర్ గంగాధర్, మార్క్ ఉరాఫ్ మారెన్న, తలారి రామాంజనేయులు, హరిజన మల్లికార్జున, వడ్డే పరమేశ్వరప్ప, గొల్ల ఓబుళపతి, గొల్ల నల్లప్ప, కె.శ్రీనివాసులు, చాకలి గంగాధర్, బోయ సుబ్బరాయుడు, బోయ ధనుంజయ, కురుబ మల్లేష్ బాబు, బెస్త నాగరాజు, ఎరుకుల కిష్టప్ప, ఎరుకుల వీరాంజినేయులు, రాజు, హరిజన తిమ్మరాజు, హరిజన లక్ష్మిదేవి, కురుబ పురుషోత్తం.

**శెట్టూరు మండలం కమిటీ:** ఉపాధ్యక్షులుగా బి.ఆనంద్ రెడ్డి, టి.ఆనంద మూర్తి, ప్రధాన కార్యదర్శి ఎస్.సోమ శేఖర్, జి.హరికృష్ణ, కె.మల్లికార్జున, హెచ్.శ్రీరాములు, కార్యదర్శులుగా ఈ.కిష్టప్ప, హెచ్.ఈరన్న, చిదానంద, కె.చౌడప్ప, చాంద్‌బాషా, ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా బి.శ్రీనివాసులు, సి.ఈశ్వరప్ప, బి.మల్లికార్జున, కె.తిప్పేస్వామి, పి.రోజావలి, జి.బాగూరప్ప, బి.వెంకట రమణ, జి.కరియన్న, బి.ఆంజినేయులు, బి.రంగనాథ్, మల్లేశప్ప, బి.పాలయ్య, జి. గోవిందు, బి.శివన్న, రామకృష్ణ, గోవిందప్ప, కిష్టప్ప, మల్లేష్.

**కుందుర్పి మండలం:** ఉపాధ్యక్షులుగా ఎం.భీమప్ప, బి.బొమ్మలింగ, ప్రధాన కార్యదర్శులుగా కుంచటిగ రాజు, బి.ఈరన్న, కెఎస్ నాగరాజు, ఎస్. మంజునాథ్, కార్యదర్శులుగా టి.గోవిందప్ప, సదాశివ, ముద్దల పాలయ్య, ఎస్.నాగరాజు, జి.నాగ భూషణ, ఎక్స్‌క్యూటివ్ సభ్యులుగా శంకరప్ప, పి.నగేష్, మల్లయ్య, బాలకృష్ణారెడ్డి, హరీష్, నారాయణప్ప, శ్రీరాములు, ప్రభాకర్, కాకయ్య, చెలిమప్ప, మసాల ఈరన్న, వెంకటేశులు, తిమ్మప్ప, మంగళ గోవిందు, ఈరలింగప్ప, దుర్గేష్, అంజయ్య, ఎస్.నాగేంద్ర, కె.తిమ్మన్న.

### సంబరం..అపూర్వ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**కళ్యాణదుర్గం (కంబదూరు):** కంబదూరు జెడ్పీహెచ్ఎస్ పదోతరగతి 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల వేదికగా దాదాపు 100 మంది విద్యార్థులు కుటుంబ సభ్యులతో హాజరై సాయంత్రం వరకు సరదాగా గడిపారు. నాటి రోజులను గుర్తు చేసుకొని సంతోషంగా సందడి చేశారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు. ప్రస్తుత హెచ్ఎం అమర్నాథ్‌ను సన్మానించారు.